వివేకానందుడే యువతకు స్ఫూర్తి

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివేకానందుడి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. యువతే దేశ భవిత అని నినదించిన యువ గళం స్వామి వివేకానంద అన్నారు. దేశ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి స్వామి వివేకానంద పరిచయం చేశారన్నారు. వివేకానందుడే యువత స్ఫూర్తి అన్నారు.


ఈస్ట్ ఇందిరానెహ్రూనగర్‌లో వివేకానందుడికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు


చిలుకానగర్ చౌరస్తాలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు


అరోరా కళాశాలలో యూత్ పార్లమెంట్‌లో విద్యార్థులు


నేరేడ్‌మెట్ ఆర్‌కేపురంలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు


వివేకానందుడి విగ్రహానికి నివాళులర్పిస్తూ..


మీర్‌పేట–హెచ్‌బీకాలనీ ఫేస్–1లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్


వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్


చిలుకానగర్ చౌరస్తాలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు


ఏఎస్‌రావునగర్‌లో నివాళులర్పిస్తున్న నేతలు


నివాళులర్పిస్తున్న నేతలు


ఉప్పల్ డివిజన్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మందముల రజిత

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి


దుకాణాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

గౌతంనగర్: యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సాయినగర్‌లో బ్లూజ్ దుస్తుల దుకాణాన్ని వారు ముఖ్య అతిథులుగా హాజరై గురువారం ప్రారంభించారు. కార్పొరేటర్లు మేకల సునీతయాదవ్, ప్రేమ్‌కుమార్, మెట్టుగూడ కార్పొరేటర్ సునీత, నాయకులు రాముయాదవ్, నిర్వాహకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి పోలీస్ శాఖ, లయన్స్‌క్లబ్ ఆఫ్ మల్కాజిగిరి ఒలంపియాడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం గౌతంనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతారావు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్‌తో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు.

అభివృద్ధే ధ్యేయం

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని చిల్లా స్టెప్స్ వద్ద రూ.38 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను గురువారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు. అనంతరం కృష్ణానగర్‌లో జరుగుతున్న బాక్స్ డ్రైన్ పనులను ఆయన పరిశీలించారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, ఈఈ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈ మధురిమ, అమీనుద్దీన్, జీఎస్‌పీ.సతీష్‌కుమార్, భాగ్యనందరావు, సత్తయ్య, భాస్కర్, ఉపేందర్‌రెడ్డి, ఇబ్రహీం, చందు, సంతోష్‌రాందాస్, మబ్బు, దినేష్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డులు



సాక్షి, సిటీబ్యూరో: యువత వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రగ్నా గ్రూప్, హరిహరా ఎస్టేట్స్ ఆధ్వర్యంలో ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. పలు రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న మాజీ సైనికాధికారి సంతోష్‌రెడ్డి, మల్లిఖార్జున్ నరుకుడుబిందెల, క్రిష్ణ కిషోర్‌రెడ్డి తదితరులకు అవార్డులను అందజేశారు.

ఊరెళ్తే.. పోలీసులకు సమాచారం ఇవ్వండి

మౌలాలి: రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ ఆదేశాల మేరకు నేరేడ్‌మెట్ పోలీసులు గురువారం సైనిక్‌పురి చౌరస్తాలో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. నేరేడ్‌మెట్ సీఐ నర్సింహస్వామి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారు పోలీసులకు తప్పనిసరిగా సమాచారం అందించాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన 22 వాహనాలపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. ఎస్ఐ శ్రీనివాసులు ఉన్నారు.



పీజేఆర్ సేవలు మరువలేనివి

అల్వాల్: బడుగు బలహీన వర్గాల నాయకుడు, పేదల పెన్నిధి దివంగత నేత పి.జనార్దన్‌రెడ్డి సేవలు మరువలేనివని మేడ్చల్–మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. వెంకటాపురంలో పి.జనార్దన్‌రెడ్డి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, యాదగిరి, నిమ్మ అశోక్‌రెడ్డి, కృష్ణగౌడ్, టీఎస్ సంజీవకుమార్, పవన్, గద్దం శ్రీను, సాయికుమార్, వీనస్‌మెరి, పద్మ, విమల, అశారాణి, లక్ష్మీ పాల్గొన్నారు.


వెంకటాపురంలో పీజేఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

అన్ని కాలనీల్లో మౌలిక వసతులు


హెచ్‌బీకాలనీలో బాక్స్ డ్రైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

కుషాయిగూడ: మీర్‌పేట–హెచ్‌బీకాలనీ డివిజన్ మంగాపురం కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించే బాక్స్ డ్రైన్ పనులను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గంలో పనిచేసే అన్ని శాఖల అధికారులతో గురువారం హబ్సిగూడలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఉప్పల్ చౌరస్తా నుంచి వరంగల్ ప్రధాన రహదారి వైపు రోడ్డు పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి


అల్వాల్ బీబీఐఎస్ పాఠశాలలో కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి


నవకళా కేంద్రంలో వేంకటేశ్వర మహిళా మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

సందడిగా సంక్రాంతి వేడుకలు

సంక్రాంతి పండగ సందర్భంగా అన్ని ప్రాంతాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముగ్గులు వేసి ప్రతిభ చాటారు. భోగిమంటలు, నోములు, దేశభక్తి, వ్యవసాయం, పండగ ప్రాధాన్యం ప్రతిబింబించేలా ముగ్గులు వేశారు. బాలికలు ముగ్గులు వేయగా, బాలురు పతంగులు ఎగరవేసి ఆనందంగా గడిపారు. పలు కాలనీల్లో మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. అటు స్కూళ్లు, ఇటు కాలనీలు ఎటు చూసినా సంక్రాంతి సందడే కనిపించింది. పలుచోట్ల ప్రజాప్రతినిధులు మహిళలకు బహుమతులను అందజేశారు.


మల్లాపూర్ అశోక్‌నగర్‌లో బహుమతులు అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి




ఏఎస్‌రావునగర్‌లోని పలు స్కూళ్లలో ముందస్తు సంక్రాంతి సంబరాలు


ఓల్డ్ మల్లాపూర్‌లో పతంగులను పంపిణీ చేస్తున్న శాంతి యూత్ క్లబ్ ప్రతినిధులు


ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద బబుల్జ్ స్కూల్‌లో..


బోడుప్పల్ రవీంద్రభారతి స్కూల్‌లో..


ఓల్డ్ సఫిల్‌గూడలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు


ముగ్గుల పోటీల్లో బహుమతులు అందజేస్తున్న అరోరా పీజీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.మాధవి


టెంపుల్ అల్వాల్‌లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు


బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి


కుషాయిగూడ: అశోక్‌నగర్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి


ముగ్గులను పరిశీలిస్తున్న జిల్లా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి


జ్యోతి ప్రజ్వలనలో బుట్ట రేణుకా తదితరులు

బోడుప్పల్: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సీసీఎంబీ డైరెక్టర్ మంజులరెడ్డి అన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని మెరిడియన్ పాఠశాల వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ర్యాంక్‌లు, మార్కులే కాకుండా విలువలతో కూడిన విద్య సమాజానికి అవసరమన్నారు. మెరిడియన్ పాఠశాల వ్యవస్థాపకురాలు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్ట రేణుకా మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన మెరీడియన్ పాఠశాల నేడు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించడం గర్వంగా ఉందన్నారు. స్కూల్ సీఈఓ డాక్టర్ ఉషారెడ్డి, డైరెక్టర్లు రాఘవేంద్రరెడ్డి, దీపకరణ్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, ఏసీపీ నరేష్‌రెడ్డి, కార్పొరేటర్ కొత్త చందర్‌గౌడ్ ఉన్నారు.

ఘనంగా సెట్విన్ కేంద్రం వార్షికోత్సవం

మేడిపల్లి: నిరుద్యోగ యువతి యువకులు వృత్తివిద్య నైపుణ్య శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పీర్జాదిగూడ మున్సిపల్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు, కార్పొరేటర్లు, కమిషనర్ డా.పి.రామకృష్ణారావు సహకారంతో సెట్విన్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మేడిపల్లిలోని సెట్విన్ కేంద్రం వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సెట్విన్ ఎండీ వేణుగోపాల్‌రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన మేయర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కోర్సులు పూర్తి చేసుకున్న సుమారు 134మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.


సర్టిఫికెట్లు అందజేస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తదితరులు

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి


ఉచితంగా మందులు అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి

అల్వాల్: ప్రధానమంత్రి భారతీయ జన ఔషదీ కేంద్రం సౌజన్యంతో గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో కొంతకాలంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి అన్నారు. మచ్చబొల్లారం డివిజన్‌లో గోపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. హరీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. బీజేపీ నాయకులు మల్లికార్జున్‌యాదవ్, వెంకటేష్, ప్రకాష్ చైదరి, వినయ్, సుజాత, ఆనంద్,నవీన్, ఆర్మీ, ఉదయ్ ప్రకాష్, శాస్త్రీ, కరుణశ్రీ, శ్రీనివాస్, మహేష్, అజీత్, పద్మిని తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని కాపాడాలని వినతి

అల్వాల్: వెంకటాపురం డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ ఉన్న పార్కు స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ గురువారం కాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ సబితకిషోర్‌కు వినతి పత్రం అందజేశారు. కాలనీలోని పార్కు స్థలాన్ని కొంతమంది కబ్జాదారులు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని, సర్కిల్ ఏసీపీ విజయశ్రీ దృష్టికి తీసుకెళ్లి స్థలాన్ని కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు అనిల్‌రెడ్డి, చక్రరావు, ముత్యంగౌడ్, జనార్దన్, చిన్నపరెడ్డి, థామ్సన్, రాదాబాయి, వెంకటలక్ష్మీ, శిరీష, సంధ్య, అఖిల, లక్ష్మి, శివాని తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్ సబితకిషోర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బ్యాంక్ కాలనీ వాసులు

కెమికల్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం

మల్లాపూర్: మల్లాపూర్ పారిశ్రామిక వాడలోని క్లియర్‌సైత్ ల్యాబ్‌లో గురువారం మధ్యాహ్నం కెమికల్ రియాక్షన్ కావడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో పొగ కమ్ముకోవడంతో చుట్టుపక్కల కెమికల్ కంపెనీ వాళ్లు భయాందోళనకు గురయ్యారు. కంపెనీలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు పరుగులు తీశారు. నాచారం, చర్లపల్లి, మౌలాలికి చెందిన అగ్నిమాపక సిబ్బంది గంట పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఆస్తి నష్టం ఎంత జరిగింది తెలియరాలేదు.